సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 23 జనవరి 2025 పేజీలు 8

## ప్రజా హృదయాల్లో నేటి దినపత్రిక సూర్యకు సుస్థిర స్థానం

**నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరణలో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సమకాలిన సమస్యలను, ఎప్పటికప్పుడు తాజా వార్తలను నిరంతరం అందించే నేటి దినపత్రిక సూర్య ప్రజా హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకుందని జిల్లా కలెక్టర్ అన్నారు.బుధవారం కలక్టర్ ఛాంబర్ లో నేటి దినపత్రిక 'సూర్య ' క్యాలెండర్లు, డైరీలు, జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 వసంతాలు పూర్తిచేసుకుని, విశిష్ట జనాదరణ పొందిన 'నేటి దినపత్రిక సూర్య' యాజమాన్యాన్ని సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక కృష్ణా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, మేనేజర్ కూరేటి సతీష్ పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే ముఖ్యం

- **అనధికార డంపింగ్ ప్రాంతాలపై పూర్తి పర్యవేక్షణ పెట్టండి**
- **అనుమతి లేకుండా వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తీసుకోండి**
- **గార్బేజ్ వనరబుల్ పాయింట్స్ లను తక్షణమే తొలగించండి**
- **ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ**



**విజయవాడ/జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** బహిరంగ ప్రదేశాలు, రోడ్ల వెంట వ్యర్ధ పద్దార్థాలను వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఉన్న గార్భేజ్ వనరబుల్ పాయింట్స్‌ను తక్షణమే తొలగించి ఆయా ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేసి వ్యర్థాలను పడవేసే వారిని గుర్తించి జరిమానాలను విధించేందుకు వెనకాడవద్దని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా బుధ వారం జగ్గయ్యపేట మున్సిపల్ పరిధిలో డంపింగ్ యార్డ్‌ను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, స్థానిక శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతాయ్య)తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం ద్వారా పచ్చ దనం పరిశుభ్రత కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధ్యానత ఇస్తుందన్నారు. పరిసరాల పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంద న్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల రోడ్ల వెంబడి అనధికరంగా వ్యర్థ పద్ధార్థాలను విడిచి వేయడం వలన వీపరితమైన దుర్గందంతో పాటు అంటు రోగాలు ఏర్పాడుతున్నాయన్నారు. జగ్గయ్యపేట పట్టణ పరిధిలో విలియం పేట సమీపంలో వ్యర్థాలను విడిచిన డంపింగ్ యార్డ్ వలన ప్రజలు అనేక ఇబ్బం దులు పడుతున్నట్లు స్థానిక శాసనసభ్యులు తన దృష్టికి మిగతా 2లో



## సాగు ఖర్చులకు రుణాలు

అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని రుణ పరిమితి ప్రతిపాదనలు : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో...

# వేసవిలోనే పనులన్ని పూర్తికావాలి



- **ముందుగానే అంచనాలు, ప్రణాళిలు రూపొందించండి**
- **కృష్ణా జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వచ్చే ఖరీఫ్ సీజన్‌కు జిల్లాలో కాలువల డ్రైన్ల నిర్వహణ పనులు ముందుగా చేపట్టుటకు అవసరమైన అంచనాలు రూపొందించి వేసవిలోనే పనులు పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్లో ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్ సీజన్లో రైతులు పంటల సాగుకు ప్రయోజనకరంగా ప్రతి ఏడాది జూన్ మాసంలో కాలువలకు సాగునీటి విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈలోగా కాలువలు డ్రెయిన్లలో గుర్రపు డెక్క, తొలగింపు, నిర్వహణ పనులు చేపట్టుటకు అంచనాలు రూపొందించాలని, ఫిబ్రవరి 3 లోగా ఇరిగేషన్ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని, తద్వారా ఏప్రిల్ మాసంలోగా పనులు చేపట్టుటకు అనుమతులు, మంజూరులు తీసుకొని మే మాసంలో పనులు చేపట్టి పూర్తి చేయుటకు మిగతా 2లో...

విజయవాడలోని ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు

## రాష్ట్రం మొత్తం వుండాలి

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సురక్షా కమిటీలు ఏర్పాటు

వివరాలు 2లో



(మొదటిపేజీ తరువాయి)



## వేసవిలోనే పనులన్ని పూర్తికావాలి

చర్యలు తీసుకోవాలన్నారు. కాలువలు, డ్రైన్లలో తొలగించిన గుర్రపుడెక్క, తూడు ఒకే చోట వేసి కంపోస్ట్‌గా తయారయ్యే విధంగా, దీనిని రైతులు తమ పొలాల్లో వినియోగించుకునేలా చేసినట్లయితే రైతులకు ఫెర్టిలైజర్స్ వ్యయం తగ్గి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ విధంగా చేయగలిగితే రాష్ట్రంలోనే మొట్టమొదటి జిల్లాగా ఉంటుందన్నారు.కాలువల శివారు ప్రాంతాలు, లాకుల వద్ద చేరే గుర్రపుడెక్క, తూడు తొలగించి ఒకచోట వేసి కంపోస్ట్‌గా తయారవుటకు దానిని కటింగ్ చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులు తెలుపగా,వాటర్ యూజర్స్ సంఘాల పరిధిలో తొలగించిన తూడు ఒకే చోట వేసే విధంగా కటింగ్ చేసే విధంగా చర్యలు తీసుకొనుటకు, తయారైన కంపోస్ట్ అక్కడ రైతులు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకొనుటకు గల అవకాశాలు పరిశీలించాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ సూపరెంటెంట్ ఇంజనీర్ మోహన్ రావు, డ్రైనేజీ గోపీనాథ్, ఇరిగేషన్ కేఈ డివిజన్ ఈఈ కే. బాబు, కేసి డివిజన్ ఈఈ రవికిరణ్ పాల్గొన్నారు.

### ఘనంగా జండగంద మహోత్సవం గ్యార్వి షరీఫ్ వేడుకలు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న సుఫీ మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి బాబా వారి ప్రియ శిష్యులు జంపని గ్రామంలోని ఏ ఏ బి ఎస్ టి ఏ దర్బార్ గౌసియా చమన్‌లో పీఠాధిపతి సజ్జాదా అత మొహమ్మద్ నిజాముద్దీన్ నిజ మీ షా తాజ్ ఖాదరి బాబా వారి ఆధ్వర్యంలో గౌసేపాక్ గారివి షరీఫ్, జెండా గంధ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సుల్తాన్ ఉల్ ఔలియా గౌసే సంధాని మెహబూబ్ ఏ సుభాని సయ్యదినా అబ్దుల్ ఖాదర్ జిలాని మహాత్ముల వారి జెండా గంధ మహోత్సవం భారీ ఊరేగింపుతో పూలు, గంధం సమర్పించి అత్యంత వైభవంగా మేళ తాళాలతో డప్పు వాయిద్యాల మధ్య జండాను నిజాం బాబా ఆవిష్కరించారు. అనంతరం గౌసియా చమన్ లో కుల మతాలకు అతీతంగా వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఉపాధి హామీ పథకంపై సోషల్ ఆడిట్

**ఉపాధి హామీ పనుల అవకతవకలపై నోరు విప్పని అధికారులు**

**కలుగులోకి పోయిన లక్షలాది రూపాయల సొమ్ము**

**వెలికితీసే ప్రయత్నం ఫలించేనా? ప్రభుత్వ ఆదాయనికి గండి...పూడ్చిదెవ్వరు?**

**వత్సవాయి, జనవరి 22, మేజర్ న్యూస్ :** ఉపాధిహామీ పథకంలో అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై కేసులు నమోదు తప్పదు అని ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి.మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 01-04- 2023 నుంచి 31- 03- 24 వరకు జరిగిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సోషల్ ఆడిట్ ప్రజావేదిక నిర్వహించారు. పలు గ్రామాలలో సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఉపాధి పనులలో అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ చేశారు. డీఆర్పీల అడిట్‌లో వెలుగులోకి వచ్చిన చిత్ర, విచిత్రాలు మరెన్నో ఉన్నాయని పలువురు అనుకుంటున్నారు. గ్రామాల వారీగా ఉపాధి హామీ పనులపై అవకతవకలు జరిగాయి అని వాటిపై అధికారులు నోరు విప్పడం లేదని ప్రజలు పెదవిరుస్తున్నారు. అమెరికాలో ఉంటున్న వ్యక్తికి జాబ్ కార్డు ద్వారా వేతనం చెల్లింపు జరిగిందని,చనిపోయిన, పక్షవాతం వచ్చిన వారికి కూడా రోజు వారి కూలీ వేతనం చెల్లింపు జరిగిందని ఒక కుటుంబంలో 4 జాబ్ కార్డులుఉన్నాయని కాలువలు,సిమెంట్ రోడ్లు వేయకుండానే సొమ్ము కాజేసారని,రోడ్లు మీద చేసిన పని తక్కువ ఉండటం, నమోదు ఎక్కువ ఎక్కువగా ఉండటం గ్రామంలో లేకుండా ఖమ్మంలో నివసిస్తున్న వారికి జాబ్ కార్డు ఇచ్చి, వేతనం చెల్లించడం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని ఫిల్డ్ అసిస్టెంట్ లను నుండి అధికారుల వరకు బాధ్యులను చేయాలని ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాబ్ కార్డు తొలగింపు, రికవరీ చెల్లించని పక్షంలో అటువంటి వారిపై కేసులు నమోదు చేయాలని ప్రజల నుండి వినిపిస్తున్నాయి .అధికారులు మాత్రం ఎక్కడ అవకతవకలపై నోరు విప్పడం లేదని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజల ఆరోగ్యమే ముఖ్యం



(మొదటిపేజీ తరువాయి)

తీసుకురావడం జరిగిందని తక్షణమే ప్రసుత డంపింగ్ యార్డ్ ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలించి తరలించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డ్ తొలగింపు ప్రక్రియను సాద్యమైనంత త్వరలో పూర్తి చేసి ప్రస్తుతం డంపింగ్ యార్డ్ ప్రదేశాన్ని శుభ్రపరిచి మొక్కలను నాటి ఆహ్లాదకరమైన వాతావారణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ మున్సిపల్ అధికారులు గార్భేజ్ వనరబుల్ పాయింట్స్ (జివిపి)పై ప్రత్యేక దృష్టి పెట్టి వారం రోజులలోపు వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తొలగించిన ప్రదేశాల వద్ద సిసికెమెరాలు పంచాయతీ సిబ్బందితో నిఘా ఉంచి ఎవరైతే అనాధికరంగా వ్యర్థాలను విడిచిపెడుతున్నారో అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్ధేశించిన ప్రాంతాలలో మాత్రమే వ్యర్థ పద్ధార్ధాలను విడిచిపెట్టాలని హోటల్ యాజమానులకు, వ్యాపారస్తులకు తక్షణమే నోటీసులను అందజేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా రోడ్ల వెంట వ్యర్థ పద్దార్ధాల గార్భేజ్ వనరబుల్ పాయింట్స్ గుర్తించి వాటిని తొలిగింపుకు గ్రామ పంచాయతీ మున్సిపల్ మండల అభివృద్ధి అధికారులు తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి చెత్తనుండి సంపద తయారి కేంద్రాలకు తరలించాలన్నారు. జిల్లాలో చెత్త నుండి సంపద తయారి కేంద్రాల ద్వారా వర్మి కంపోస్ట తయారీ అవుతుందని వర్మి కంపోస్టులకు మంచి డిమాండ్ ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రతలో ప్రజలను భాగస్వాములు చేసి బహిరంగంగా చెత్తవేసే అలవాటును అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతాయ్య మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం ద్వారా జగ్గయ్యపేట పట్టణాన్ని సుందరీకరణ చేసేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ జగ్గయ్యపేటను పైలెట్ ప్రాజెక్టు కింద ఆధునీకరించేందుకు ప్రతి పాధించడం జరిగిందన్నారు. పచ్చదనం పరిశుభ్రతలో జగ్గయ్యపేటను ఆదర్శంగా నిలిపేలా కృషి చేస్తానని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆర్. రఘవేంద్రరావు, మున్సిపల్ కమీషనర్ రాంమోహన్, 14వ వార్డు కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, 9వ వార్డు కౌన్సిలర్ పి. సైదేశ్వరరావు, జగ్గయ్యపేట తహాశీల్ధార్ మనోహర్, మున్సిపల్ రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సాగు ఖర్చులకు రుణాలు

**అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని రుణ పరిమితి ప్రతిపాదనలు**

**ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**డీఎల్‌టీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్‌టీఆర్ జిల్లాబ్యూరో, జనవరి 22, మేజర్ న్యూస్ :** జిల్లాలో వివిధ పంటల సాగు ఖర్చులకు అనుగుణంగా రైతులకు పంట రుణాల మంజూరుకు మార్గదర్శకాల ప్రకారం పటిష్ట ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని, స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో రైతులు కీలక భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్-ఎన్‌టీఆర్ జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ (డీఎల్‌టీసీ) సమావేశం బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, ప్రగతిశీల రైతులు, బ్యాంకర్లు తదితరులు హాజరుకాగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ పంటలకు ఎకరా విస్తీర్ణానికి రుణ పరిమితి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్)పై ప్రతిపాదనల రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో ఖరీఫ్, రబీ సీజన్లలో వివిధ పంటల సాగు వ్యయం, పంట దిగుబడి విలువ, రుణ పరిమితి వివరాలను పరిశీలించి.. తదుపరి 2025-26 ఆర్థిక సంవత్సరంలో సాగు ఖర్చు, దిగుబడి విలువ అంచనాల ఆధారంగా నిర్ణయించాల్సిన రుణ పరిమితిపై వ్యవసాయం, ఉద్యాన, మత్స్య తదితర శాఖల అధికారులు తమ అభిప్రాయాలను సమావేశం ముందుంచారు. అదేవిధంగా రైతులు వివిధ పంటల సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పంట కోతలు తదితరాలకు అయ్యే ఖర్చుల వివరాలను తెలియజేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ ద్వారా 2025-26కు గాను వరికి రుణ పరిమితి రూ. 46 వేలు, మిరప (డ్రై)కు రూ. 1,10,000, మిరప (ఇరిగేటెడ్)కు రూ. 1,15,000, మామిడికి రూ. 42,500, ఆయిల్‌పామ్‌కు రూ. 75 వేలు, పట్టు పురుగుల పెంపకానికి రూ. 60,000 ఇలా వివిధ పంటలు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు రుణపరిమితిని ప్రతిపాదించడం జరిగిందని వివరించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గతేడాది కంటే అధిక రుణ పరిమితిని ప్రతిపాదించినట్లు తెలిపారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ (రుణ పరిమితి)కి అదనంగా 30 శాతం వరకు బ్యాంకులు రుణాలు మంజూరు చేసేందుకు అవకాశముందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ, అనుబంధ రంగాల రైతుల సంక్షేమానికి అమలుచేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఈ సందర్భంగా కలక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈ సమావేశంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ సీఈవో ఎ.శ్యామ్ మనోహర్, జీఎం ఎ.రంగబాబు, అసిస్టెంట్ ఎల్‌డీఎం ఎం.రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి బి.విజయకుమారి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ప్రగతిశీల రైతులు కె.నరసింహారావు, పి.నాగేశ్వరరావు, ఎ.అజయ్ కుమార్, పీఎస్ఆర్ ప్రసాద్, ఎం.రాజశేఖర్, ఎస్‌బీఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐవోబీ, యూకో తదితర బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# విజయవాడలోని ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు రాష్ట్రం మొత్తం వుండాలి



**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయవాడ లో వున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు రాష్ట్రం మొత్తం వుండాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్‌లో జరిగిన సురక్ష ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత, ఎంపీ కేశినేని శివనాథ్ కలిసి సురక్ష కమిటీలను ప్రారంభించారు. ఎంపీ కేశినేని శివ నాథ్,పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు సురక్ష కోర్ కమిటీ సభ్యులను సత్కరించారు. ఈగల్ వెహికల్స్‌ను కూడా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రారంభించారు. అలాగే సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హోం మినిస్టర్ అనిత, డి.జి. పి ద్వారక తిరుమలరావు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్,వసంత కృష్ణ ప్రసాద్, శ్రీరాం రాజగోపాల్ తాతాయ్య, కొలికపూడి శ్రీనివాస రావు, సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్, ,విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబులతో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడలో ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు బాగా అమలు చేస్తున్నారని, ఈసేవలు రాష్ట్ర వ్యాప్తంగా వుండాలని ఆకాంక్షించారు. సిపి రాజశేఖర్ బాబు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సమర్ధవంతంగా పనిచేస్తూ....ప్రజల మన్ననలు అందుకున్నారని కొనియడారు. వరదల సమయంలో సిపి రాజశేఖర్ ఆధ్వర్యంలో విజయవాడ పోలీసులు ప్రజలకు అనేక సేవలందంచారన్నారు. గత పోలీస్ కమిషనర్ నగరంలో ఏదోక సమస్య సృష్టించేవాడు. కానీ ప్రస్తుతం వున్న కమిషనర్ రాజశేఖర్ బాబు ఏ సమస్యనైనా ప్రజాప్రతినిధుల సహకారంతో పరిష్కరిస్తూ, సమన్వయంతో ముందుకు సాగుతున్నాడన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ప్రజాప్రతినిధుల సహకారం కమిషనర్ రాజశేఖర్ బాబుకి వుంటుందన్నారు. రాష్ట్రంలోని ఏ జిల్లాలో లేని విధంగా ఒక్క ఎన్టీఆర్ జిల్లాలోనే అన్ని పోలీస్ స్టేషన్స్ డ్రోన్స్ కలిగి వుండటం ఎంతో గర్వంగా వుందన్నారు. అలాగే ఎన్టీఆర్ కమిషనరేట్ పిలుపు అందుకుని జిల్లాలోని వ్యాపారవేత్తలు 1100 సిసి కెమెరాలకు సహకారంతో అందించటం ఆనందంగా వుందన్నారు. రాజధాని ప్రాంతంలో వున్న విజయవాడ నగరంలో పోలీసులకు పని భారం బాగా పెరిగిందని, పోలీస్ శాఖకి కావాల్సిన సిబ్బందిని, వాహనాలను అందించాలని హోంమంత్రి అనితను ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. అలాగే విజయవాడ వన్ టౌన్‌లో పోలీస్ క్వార్టర్స్ బాగుచేయించటంతో పాటు , పాతబడిన పోలీస్ స్టేషన్స్ భవనాలను ఆధునీకరించాలని ఎంపీ కేశినేని శివనాథ్ అడిగారు.

భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో..

# కార్గో వాహనాల శ్రేణిని ఆవిష్కరించిన మోంట్రా ఎలక్ట్రిక్




విజయవాడ, జనవరి 22, మేజర్ న్యూస్ : భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ఈవియేటర్ (ఎలక్ట్రిక్ ఎస్ సి విలు), సూపర్ కార్గో (ఎలక్ట్రిక్ 3-వీలర్లు) వాహనాలను మోంట్రా ఎలక్ట్రిక్ ఆవిష్కరించింది. సంస్థ చైర్మన్ అరుణ్ మురుగప్పన్, వైస్ చైర్మన్ వెల్లాయన్ సుబ్బయ్య, మేనేజింగ్ డైరెక్టర్ జలజ్ గుప్తా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంస్థ 3 వీలర్ల విభాగం బిజినెస్ హెడ్ రాయ్ కురియన్, స్మాల్ కమర్షియల్ వెహికల్స్ విభాగం సీఈవో సజు నాయర్‌ల్యాడా ఇందులో పాల్గొన్నారు. "మురుగప్ప గ్రూప్‌లో భాగంగా మేము వినూత్నమైన, సుస్థిరమైన, స్వచ్ఛమైన మొబిలిటీ సొల్యూషన్స్‌ను అందించేందుకు కట్టుబడి ఉన్నాం. ఈవియేటర్ (ఎలక్ట్రిక్ ఎస్ సి వి), సూపర్ కార్గోను భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ఆవిష్కరించడంపై సంతోషిస్తున్నాం. ఈ రెండు కొత్త ఉత్పత్తులు మా తదుపరి వృద్ధి, ఆవిష్కరణలకు దన్నుగా నిలుస్తాయి. అలాగే భారతదేశపు తొలి ఎలక్ట్రిక్ హెవీ కమర్షియల్ 55 టన్నుల ట్రక్ రైనోను కూడా ప్రదర్శిస్తున్నాం. ఇది ఇప్పటికే బహుళ కస్టమర్లకు 5%వీఅ%ం పైబలుకు కిలోమీటర్లు నమోదు చేసింది. 3డబ్ల్యూలాస్ట్ మైల్, స్మాల్ కమర్షియల్, హెవీ కమర్షియల్, ఈ-ట్రాక్టర్లు అనే 4 వ్యాపార విభాగాల్లో విస్తరించిన మోంట్రా ఎలక్ట్రిక్ సంస్థ 2070 నాటికి తటస్థ కర్బన ఉద్గారాల స్థాయిని సాధించేందుకు భారత్ చేస్తున్న కృషిలో కీలక పాత్ర పోషించనుంది" అని మోంట్రా ఎలక్ట్రిక్ (టీఐ క్లీన్ మొబిలిటీ) చైర్మన్ అరుణ్ మురుగప్పన్ తెలిపారు. "ఈవియేటర్ భారతదేశపు తొలి ట్రూ-ఈవీ. ఇది అధునాతన డిజైన్, పటిష్టమైన పనితీరు, అసమానమైన మన్నికతో మిడ్-మైల్, లాస్ట్ మైల్ మొబిలిటీని పునర్నిర్వచిస్తుంది. పరిశ్రమలోనే తొలిసారిగా 245 కి.మీ. సర్టిఫైడ్ రేంజితో చిన్న కమర్షియల్ వాహనాల విభాగంలో ఈవియేటర్ ఒక గేమ్ చేంజర్ కాగలదు.

ఫ్లీట్ అప్‌టైమ్ 95 శాతం పైగా ఉండేలా చూసేందుకు ఈవియేటర్‌కి అధునాతన టెలిమ్యాటిక్స్ దన్ను ఉంటుంది. ఈ ప్రోడక్టుకే పరిమితం కాకుండా, అనుకూలీకరించిన చార్జింగ్, ఆఫ్టర్‌మార్కెట్ సొల్యూషన్స్‌ను అందిస్తూ రోజువారీగా వాహనాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడంలో తోడ్పడేందుకు మేము కట్టుబడి ఉన్నాం. కస్టమర్ల అభిప్రాయాలను క్షుణ్ణంగా తెలుసుకుని, వాటికి అనుగుణంగా సూపర్-కార్గో (ఈ 3-వీలర్) రూపొందించబడింది. కేటగిరీలోనే తొలిసారి అనదగిన డ్రైవర్స్ సీట్ బెల్ట్, ఫ్రంట్ డిస్క్ బ్రేక్‌లు, విశాలమైన ఎర్గోనామిక్ డ్రైవర్ క్యాబిన్ వంటి విశిష్టమైన ఫీచర్లు ఇందులో ఉన్నాయి. 15మినిపుల్ చార్జింగ్ ఆప్షన్ ఉండటం వల్ల బి2బిసంస్థలకు ఇది మరింత అనువైనదిగా ఉంటుంది. విస్తృత శ్రేణిలో లభించే సూపర్ కార్గో అనేది ఇటు ఫ్లీట్ ఆపరేటర్లు, వ్యక్తిగత ఎంట్రప్రెన్యూర్లకు వివిధ అవసరాలకు ఉపయోగకరంగా ఉంటుంది. దేశవ్యాప్తంగా అప్‌టైమ్ మరింత మెరుగ్గా ఉండేలా మా విస్తృత డీలర్ల నెట్‌వర్క్ తోడ్పడుతుంది," అని మోంట్రా ఎలక్ట్రిక్ (టీఐ క్లీన్ మొబిలిటీ) మేనేజింగ్ డైరెక్టర్ జలజ్ గుప్తా చెప్పారు.

# దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రం నుండి ధరఖాస్తులకు ఆహ్వానం

విజయవాడ, మేజర్ న్యూస్ : ఏలూరు జిల్లా, బాదంపూడి లో గల దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణ కేంద్రం బాదంపూడిలో 135వ బృందములో శిక్షణ పొందుటకు అభ్యర్థులు 19 ఫిబ్రవరి, 2025 వ తేదీలోగా వారి దరఖాస్తులను మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి, ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లాకు పంపాల్సిందిగా ఏలూరు జిల్లా మత్స్యశాఖ అధికారి కే.ఎస్.వి.నాగలింగచార్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.. 5వ తరగతి ఆ పైన చదువుకున్న వారికి ప్రాధాన్యత, తెలుగులో చదవడం, రాయడం తెలిసిన వారికి అవకాశం ఇవ్వబడును. 18 సంవత్సరములు నుండి 30 సంవత్సరములు మధ్య వయస్సు గల వారు అర్హులు.. అర్హతలు పై ఎంపిక కమిటీ ప్రత్యేక పరిగణనలో వయస్సు పరిమితిని సడలించవచ్చును. సహాయ పరిశీలకులు మత్స్యశాఖ హోదాకు తగ్గకుండా మత్స్యశాఖ అధికార్ల నుండి పొందిన అనుభవము సర్టిఫికెట్లు దరఖాస్తుతో జతపరిచి పంపవలసిందిగా కోరుచున్నారు. ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలోని వారికి, మత్స్యకారులు, యువకులు, జాలరులు, సహకార సంఘముల సభ్యులు చేపల పెంపకములో ఆసక్తి కలిగిన ఇతరులు, షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు ఈ శిక్షణ పొందుటకు అర్హులుగా పేర్కొన్నారు.. ఉపకార వేతనము లేకుండా, ఇందులో చేరడానికి 20 సీట్లు అందుబాటులో కలవు.. 20.02.2025 ఉదయం 11.00 గంటలకు ఇంటర్వ్యూలను, మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి వారి కార్యాలయములో జరుగును. ఇంటర్వ్యూలో ఎంపిక అయిన వారి పేర్లు అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు కార్యాలయ నోటీసు బోర్డు లో ఉంచుతారన్నారు. ఎంపిక అయిన అభ్యర్థులకు 01.03.2025 నుండి 31.05.2025 వరకు నిర్వహించబడును.. శిక్షణ కాలంలో మత్స్య క్షేత్రములు, రిజర్వాయర్లలో చేపలు పెంపకము గురించి భోదన, ప్రాక్టికల్ తో కూడిన కోర్సు భోదించబడును. శిక్షణానంతరము పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వబడును. అభ్యర్థి బయోడేటాలను స్వదస్తూరీ గాని, టైప్ చేసి గాని ధరకాస్తులు 19.02.2025 వ తేదీ లోగా ఈ కార్యాలయమునకు చేరవలయును.

సదరు ధరఖాస్తు ఫారము సంబంధిత జిల్లా మత్స్యశాఖ అధికారి, ఏలూరు లేదా మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి వారి కార్యాలయములో లభించును. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు విధిగా తీసుకురావలెను. ఇతర వివరములకు మత్స్య శాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి (సెల్ నెం. 9573337484) మత్స్యశాఖ అధికారి, బాదంపూడి- 1 (సెల్ నెం. 7286993033), మత్స్యశాఖ అధికారి, బాదంపూడి- 2 (సెల్ నెం. 9492337469) వారిని కార్యాలయము పనివేళల్లో సంప్రదించాల్సిందిగా ఆ ప్రకటనలో ఏలూరు జిల్లా మత్స్యశాఖ అధికారి కే.ఎస్.వి.నాగలింగచార్యులు ఆ ప్రకటనలో తెలియజేశారు.

# ఆరోగ్య బీమా భవిష్యత్తును అందించు అల్టిమేట్ కేర్ ఆవిష్కరణ

విజయవాడ, మేజర్ న్యూస్ : భారతదేశంలోని ప్రముఖ ఆరోగ్య బీమా సంస్థల్లో కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ఒకటి. కేర్ హెల్త్ ఇన్స్యూరెన్స్ వారు ఆరోగ్య పరిరక్షణలో ఒక నూతన బెంచ్‌మార్క్ సాధనకు అద్భుతమైన ఆరోగ్య బీమా అల్టిమేట్ కేర్‌ను ఆవిష్కరించినట్లు నేడు ప్రకటించారు. మన అనుకోని వైద్య అత్యవసర పరిస్థితులను పరిష్కరించుటకు, ఆరోగ్యంగా ఉండటానికి రివార్డ్‌లను అందించుటకు అనేక రకాల ప్రయోజనాలను కలిగి ఉన్న పాలసీ అల్టిమేట్ కేర్ ఆరోగ్య బీమా పథకం. పాలసీదారు కోసం ఎన్నో విలువైన అంశాలను జోడించిన ఆరోగ్య పథకం. పాలసీదారులు ఈ బీమా పథకం ద్వారా మనీబ్యాక్, లాయల్టీ బూస్ట్, వెల్నెస్ డిస్కౌంట్, ఇన్ఫినిటీ బోనస్ ఇంకా అనేక రకాల ప్రయోజనాలను పొందుతారు.




విస్తృతమైన ఆరోగ్య కవరేజీని అందించటమే కాక, మనీబ్యాక్ ఫీచర్ కలిగిన పాలసీ అల్టిమేట్ కేర్ ఇది పాలసీదారులు ఆరోగ్యంగా ఉండటానికి రివార్డ్ అందిస్తుంది. ప్రతి 5 క్లెయిమ్ ఉచిత సంవత్సరాల తర్వాత కంపెనీ మొదటి సంవత్సరపు బేస్ ప్రీమియంను వాపసు చేస్తుంది. ఇది లాయల్టీ బూస్ట్ 7 క్లెయిమ్ ఉచిత సంవత్సరాల తర్వాత మొదటి పాలసీ సంవత్సరపు బీమా చేసిన (ఎస్ఐ) మొత్తానికి సమానమైన అదనపు బీమా మొత్తాన్ని (ఎస్ఐ) అందిస్తుంది. క్లెయిమ్‌లతో ఎలాటి సంబంధం లేకుండా ప్రతి సంవత్సరం ఎస్ఐ యొక్క 100% బోనస్ లభిస్తుంది. అంతేకాక ఆరోగ్యకరమైన రోజులు కార్యక్రమంతో రెన్యూవల్ ప్రీమియంపై 30% వరకు వెల్నెస్ డిస్కౌంట్‌ని అందిస్తుంది. ఈ పాలసీ ఆవిష్కరణ సందర్భంగా, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ హెడ్ - డిస్ట్రిబ్యూషన్ అజయ్ షా మాట్లాడుతూ, "ప్రస్తుత ఆరోగ్య సంరక్షణ రంగంలో ఖాతాదారులకు సమగ్రమైన, పటిష్టమైన ఆర్థిక భద్రతను కల్పించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ రకమైన ఆర్థిక భద్రత మనం ఊహించని వ్యాధుల వైద్య అవసరాల సమయంలో ఆదుకుంటుంది అన్నారు. ఖాతాదారులకు మంచి ఆరోగ్యం, ఆరోగ్యానికి అవసరమైన ఆర్థిక భద్రతను కల్పించాలనే లక్ష్యంతో అల్టిమేట్ కేర్ ఆవిష్కరించినట్లు చెప్పారు. ఈ పాలసీ తన పాలసీదారులకు గరిష్ట విలువను అందించటమే కాక అదనపు ప్రయోజనాలను చేకూరుస్తుంది. కొత్తగా పాలసీ తీసుకునే వారికి ప్రారంభ ఆఫర్ గా ప్రీమియంపై 30% వరకు తగ్గింపు అవకాశం కల్పిస్తున్నారు. మెడివోచర్లు అనేక సంవత్సరాల పాలసీ వ్యవధిలో ఒకే క్లెయిమ్ ఉంటే పాలసీ యొక్క మొదటి పాలసీ రిన్యువల్ తర్వాత ఒక్కొక్కటి రూ. 250 విలువైన రెండు ఫార్మసీ వోచర్‌లు లభిస్తాయి..

## యాక్సిస్ నుంచి యాక్సిస్ నిఫ్టీ 500 మొమెంటం 50 ఇండెక్స్ ఫండ్

విజయవాడ, జనవరి 22, మేజర్ న్యూస్ : భారత్‌లో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఫండ్ హౌస్‌లలో ఒకటైన యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ సంస్థ, నిఫ్టీ500 మొమెంటం 50 టీఆర్ఐని ట్రాక్ చేసే యాక్సిస్ నిఫ్టీ500 మొమెంటం 50 ఇండెక్స్ ఫండ్ పేరిట ఓపెన్ ఎండెడ్ ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించింది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్‌వో) 2025 జనవరి 24న ప్రారంభమై ఫిబ్రవరి 7 వరకు అందుబాటులో ఉంటుంది. నిఫ్టీ500 మొమెంటం 50 టీఆర్ఐ ఈ ఫండ్‌కి ప్రామాణికంగా ఉంటుంది. మరింత సరళతరంగా, తక్కువ వ్యయాలతో కూడుకున్న సాధనం ద్వారా, వృద్ధి గతిలో ఉన్న స్టాక్స్ అందించే ప్రయోజనాలను పొందేందుకు, దేశీయంగా పెట్టుబడులకు సంబంధించి ప్యాసివ్ వ్యూహాలపై భారతీయ ఇన్వెస్టర్లలో పెరుగుతున్న ఆసక్తిని ఈ కొత్త ఫండ్ ప్రతిబింబిస్తుంది. ఖర్చులు తీసివేయడానికి ముందు, ట్రాకింగ్ ఎర్రర్‌కి లోబడి, నిఫ్టీ500 మొమెంటం 50టీఆర్ఐకి అనుగుణమైన రాబడులను అందించాలనేది ఈ స్కీము లక్ష్యం...

## స్మాల్ క్లస్టర్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్‌లో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

విజయవాడ, మేజర్ న్యూస్ : జాతీయ చేనేత అభివృద్ధి పథకం క్రింద ఏపీలో స్మాల్ క్లస్టర్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్‌లో క్లస్టర్ డెవలప్ మెంట్ ఎగ్జిక్యూటివ్స్, టెక్స్ టైల్ డిజైనర్స్ గా పనిచేయుటకు ఆసక్తి గత అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని చేనేత, జౌళీ శాఖ కమిషనర్ జి. రేఖారాణి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. అభ్యర్థులను అర్హత, అనుభవం, వయస్సు, నివాసం తదితర అంశాల ఆధారంగా ఎంపిక చేస్తామని తెలిపారు. క్లస్టర్ డెవలప్ మెంట్ ఎగ్జిక్యూటివ్స్, టెక్స్ టైల్ డిజైనర్స్ విభాగాల్లో ఒక్కో విభాగంలో 5 ఖాళీల చొప్పున మొత్తం 10 ఖాళీలు ఉన్నాయన్నారు. క్లస్టర్ డెవలప్ మెంట్ ఎగ్జిక్యూటివ్స్ గా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు హ్యాండ్లూమ్ టెక్నాలజీ లేదా టెక్స్ టైల్ టెక్నాలజీలో డిగ్రీ లేదా డిప్లో మా కలిగి ఉండాలని, కనీసం 2 సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు. అలాగే కంప్యూటర్‌లో పరిజ్ఞానం, రికార్డులు, ఖాతా పుస్తకాల నిర్వహణపై పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. టెక్స్ టైల్ డిజైనర్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు అవసరమైన డిజైన్లు అందించడానికి నిఫ్ట్ లేదా యన్ఐడీ లేదా ప్రఖ్యాత సంస్థ నుంచి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. చేనేత విభాగంలో టెక్స్ టైల్ డిజైనర్‌గా కనీసం 2 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉండాలన్నారు. అలాగే చేనేత రంగంలో డిజైన్లు, ఉత్పత్తుల యొక్క ఉన్నతి, అభివృద్ధిలో అనుభవము కలిగి ఉండాలన్నారు. దరఖాస్తుదారులు తమ ధృవపత్రాల కాపీలతో పాటు బయోడేటాను సమర్పించాలన్నారు. ఈ పోస్ట్ ల నియామకం తాత్కాలిక ప్రాతిపదికన 3 సంవత్సరాలు లేదా క్లస్టర్ అమలు కాలం ఏది ముందుగా అయితే అప్పటి వరకు నెలకు రూ. 30,000 స్థిర పారితోషకం ఉంటుందని వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 21 రోజుల లోపు కమిషనర్, జౌళి, చేనేత శాఖ, 4వ అంతస్థు, ఐహెచ్ సి కార్పొరేట్ బిల్డింగ్, ఆటో నగర్, మంగళగిరి, అమరావతి, గుంటూరు జిల్లా-522503 కి దరఖాస్తును సమర్పించాలని సూచించారు. క్లస్టర్ మార్గదర్శకాలు : http://www.handlooms.nic.in వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తా



పామర్రు, మేజర్ న్యూస్ : గడచిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషిచేసిన ప్రతి కార్యకర్తకి అండగా ఉంటానని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. నియోజవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం వీరంకిలాకులోని కళ్యాణ మండపంలో మండల పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కుమార్ రాజా మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీకి కార్యకర్తలే వెన్నెముకలని అటువంటి కార్యకర్తలను కాపాడుకోవడం తమ బాధ్యతగా పేర్కొన్నారు. రానున్న కాలంలో అన్ని విధాలుగా కింది స్థాయి కార్యకర్తలు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తానన్నారు. స్థానిక నాయకులు కూడా కార్యకర్తల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని పరిష్కరించాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో ఇదే పోరాటపటిమని చూపి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ నాదెండ్ల సుబ్రహ్మణ్యం, పామ తెలుగు మహిళ జిల్లా అధికార ప్రతినిధి మైనేని ఇందిర, పార్టీ నాయకులు వెంకటసుబ్బయ్య, జక్కా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం దిశగా ముందడుగు వేయాలి



## సాగు వ్యయం తగ్గించి, ఆదాయం పెంచే లక్ష్యంతో పొలం పిలుస్తోంది కార్యక్రమం

### ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఇబ్రహీంపట్నం, జనవరి 22, మేజర్ న్యూస్ :** సాగులో పెట్టుబడి వ్యయం తగ్గించి, ఆదాయం పెంచే లక్ష్యంతో పొలం పిలుస్తోంది పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమంతో రైతులను చేయిపట్టి నడిపిస్తోందని... ఆరోగ్యానికి భరోసా కల్పించే ప్రకృతి వ్యవసాయం దిశగా ముందడుగు వేయాలని గుజిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం, దాములూరులో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ప్రస్తుతం వ్యవసాయం ఎలా ఉంది? సాగుచేస్తున్న పంటలు, ఉపయోగిస్తున్న ఎరువులు, వాటి లభ్యత తదితర వివరాలను రైతులను అడిగారు. తాము సాగు చేస్తున్న శెనగ పంట (జేజీ-11) రకం ఎండిపోయి, దిగుబడి చాలా తగ్గిపోతోందని, ఈ నేపథ్యంలో పంట మార్పిడికి నీటి వసతిని దాములూరు పంపింగ్ స్కీమ్ ద్వారా అందించగలిగితే మొక్కజొన్న, జొన్న వంటి పంటలు వేసుకునేందుకు వీలవుతుందని రైతులు అన్నారు. అదేవిధంగా కర్నూలు ఆధోని శనగ రకం (ఎన్‌బీఈజీ 452) అందించాల్సిందిగా కోరారు. పశుసంవర్ధక శాఖ ద్వారా పశుగ్రాసం పెంపకం, గోకులం షెడ్స్, కిసాన్ క్రెడిట్ కార్డు, పశువైద్య శిబిరాల గురించి డా. శైలు మాధురి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని, వాటి పరిష్కారానికి ప్రణాళికాయుత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భావితరానికి మంచి ఆరోగ్యం అందించేందుకు రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరించాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. అదేవిధంగా అగ్రీ కనెక్ట్ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులను పొలానికి తీసుకెళ్లి ఇప్పటినుంచే నేల, పంటలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని, ఇందులో భాగంగా బుధవారం దాములూరు ఎంపీయూపీ స్కూల్ 8వ తరగతి విద్యార్థులను పొలానికి తీసుకెళ్లి శనగ పంటను చూపించడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీహెచ్ మధుసూదనరావు, మండల వ్యవసాయ అధికారి డి.శైలజ, గ్రామ వ్యవసాయ సహాయకుడు బి.నరేంద్ర కుమార్ నాయక్, గ్రామ రైతులు తదితరులు హాజరయ్యారు.



# 23న సూర్యఘర్ ప్రత్యేక అవగాహన ర్యాలీలు



## గ్రామ, వార్డు సచివాలయం వారీగా నిర్వహణకు ఏర్పాట్లు చేయండి

## విస్తృత జనజాగృతి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించండి

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 22, మేజర్ న్యూస్ :** కుటుంబాలకు ఆర్థిక చేయూతకు, పర్యావరణ పరిరక్షణకు మేలుచేసే పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీయోజన పథకంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ఈ నెల 23వ తేదీన ప్రత్యేక ర్యాలీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లో పీఎం సూర్యఘర్‌పై కలెక్టర్ లక్ష్మీశ.. వెండర్లు, అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తేదీలోగా మరో 1,100 యూనిట్ల గ్రౌండింగ్‌కు సిద్ధం కావాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన సామగ్రిని సిద్ధం చేసుకోవాలన్నారు. అధికారులు, వెండర్లు సమన్వయంతో పనిచేసి యూనిట్ల ప్రారంభానికి ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలన్నారు. పథకంపై గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా అవగాహన ర్యాలీల నిర్వహణకు ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ ర్యాలీల్లో సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొనేలా చూడాలన్నారు. అదేవిధంగా కాలేజీ, పాఠశాల స్థాయిలో విద్యార్థులకు మానవ హారాలతో పథకంపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు కూడా ఈ అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. సచివాలయ సిబ్బందికి పోస్టర్లు, బ్యానర్లు అందజేయాలని ఏపీసీపీడీసీఎల్ అధికారులను కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. పీఎం సూర్యఘర్ కింద ఆదర్శ గ్రామపంచాయతీలుగా ఎంపికైన పరిటాల (కంచికచర్ల), వెల్వడం (మైలవరం)బీ బూదవాడ, ఎస్ఎం పేట (జగ్గయ్యపేట), కంబంపాడు (ఎ.కొండూరు)లో 100 శాతం కనెక్షన్లు ఏర్పాటుకు అధికారులు.. క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీ మోహన్, ఇన్‌స్టలేషన్స్ వెండర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

**పామర్రు జనవరి 22 మేజర్ న్యూస్ :** గ్రామ సీమల అభివృద్ధే లక్ష్యంగా తమ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని పామర్రు శాసనసభ్యులు వల్ల కుమార్ రాజా పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం పమిడిముక్కల గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 14.7 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రెండు సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలు పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చెందినప్పుడే అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దీనిలో భాగంగానే తమ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 7 నెలల లోనే పల్లెల్లోని అన్ని రోడ్లను సిసి రహదారులుగా మార్చేందుకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. రానున్న కాలంలో మరిన్ని నిధులను కేటాయించి పూర్తిస్థాయిలో ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం దిశగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను కూడా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముళ్ళపూడి సునీత, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నాదెండ్ల సుబ్రహ్మణ్యం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.వెంకటేశ్వరరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, నాయకులు ఘంటా సురేష్, జక్కా శ్రీనివాసరావు, మోటూరు వెంకటసుబ్బయ్య, కొల్లిపర బాబి తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా మన్ననలు పొందుతున్న కూటమి ప్రభుత్వం

### ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, జనవరి 22, మేజర్ న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ కూటమి ప్రభుత్వం కూటమి ప్రజల మన్ననలను పొందుతొందని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మంగళవారం కాకాని నగర్ కార్యాలయంలో నందిగామ నియోజకవర్గం ముఖ్య నేతలతో సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటన సాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు క్యూ కడుతున్నాయని అన్నారు. ఈ పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధి కల్పన జరుగుతుందని అన్నారు.టీడీపీ సభ్యత్వ నమోదులో కార్యకర్తలకు ఉచిత బీమా పాలసీ అందించిన ఘనత మంత్రి లోకేష్‌కే దక్కుతుందన్నారు. త్వరలో నే రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం అమలులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిర్మహోత్సవాల సందర్భంగా పనులను పరిశీలించిన చైర్మన్,కమిషనర్



**పెదన, మేజర్ న్యూస్ :** పట్టణంలో గల స్థానిక బ్రహ్మపురములో ఫిబ్రవరి నెలలో జరుగబోవు శ్రీమత్ చౌడేశ్వరి దేవి జ్యోతిర్మహోత్సవములు సందర్భంగా మున్సిపల్ పరిధిలో చేయవలసిన కార్యక్రమములు అనగా శానిటేషన్, ఎలక్ట్రిసిటీ, వాటర్ సప్లై,మొదలగు పనులపై సమీక్షించి, ఆ తదుపరి సదరు అధికారులకు పలు అంశములపై ఆదేశాలు జారీ చేశామని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తో సహా ఆ ప్రదేశానికి వెళ్లి పనులను పరిశీలించారు. ఈ జ్యోతి మహోత్సవాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పూర్తి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను చైర్పర్సన్ ఆదేశించామన్నారు.ఈ కార్యక్రమంలో 23 వ వార్డు కౌన్సిలర్ ఉమ్మిటి తనూజ, మున్సిపల్ కమిషనర్ ఎం. గోపాలరావు, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో అడ్వకేట్ సూరి బిందు మాధవ్ జన్మదినోత్సవం



**గన్నవరం, జనవరి 22, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం దావాజిగూడెం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రం లో గన్నవరం శ్రీప్రజ్ఞ స్కూల్ అధినేత సీనియర్ అడ్వకేట్, సామాజిక వేత్త సూరి పవన్ కుమారుడు అడ్వకేట్ బిందు మాధవ్ జన్మదినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ మాట్లాడుతూ విదేశాలలో విద్యను అభ్యసిస్తున్న బిందు మాధవ్ అత్యుత్తమమైన స్థాయిలో వచ్చి,వారి తండ్రి చూపిన మార్గంలో సేవా కార్యక్రమాలు చేసి ఎంతోమందికి అండగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. పవన్ కుమార్‌కి రజిత వెంకట్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్పందన బాలలకు అన్నదానం తో పాటు గా స్వీట్లు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రీ ప్రజ్ఞ హైస్కూల్ ఎ.ఓ రామచంద్ర రావు, స్పందన సిబ్బంది పాల్గొన్నారు.



## హోంగార్డ్ అప్పారావుకు పలువురు ప్రశంస

### తప్పిపోయిన మహిళను కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన హోంగార్డ్ అప్పారావు

**జగ్గయ్యపేట, జనవరి 22, మేజర్ న్యూస్ :** దసరా ఉత్సవాల సందర్భంగా బెజవాడలో ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు కుటుంబ సభ్యులతో గత సంవత్సరం కోమలి వెంకటరమణ భర్త శ్రీనివాసరావుతో కలిసి అమ్మవారి ఉత్సవాలను దర్శించేందుకు రావటం జరిగింది. ఉత్సవాల సమయంలో అక్కడ కనిపించకుండా అక్కడక్కడ తిరుగుతూ చిల్లకల్లు గ్రామంలో సంచరిస్తున్న చిల్లకల్లు ఆమెను చిల్లకల్లు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న అప్పారావు మీరు ఎవరని అడగ్గా మాది ఈదరగడ అని చెప్పడం జరిగింది. అంతటా అక్కడ ఎస్సై వారితో మాట్లాడి వాళ్ళ బావ అయిన వెంకటేశ్వర రావుకి జగ్గయ్యపేట సిఐ పి.వెంకటేశ్వర్లు వారి సమక్షంలో బావకు అప్పచెప్పడం జరిగింది. ఇంత చెమటోడ్చి తప్పిపోయిన మహిళను కుటుంబ సభ్యులకు అప్పుచెప్పినందుకు హోంగార్డ్ అప్పారావు నుపోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పలువురు అభినందించారు.

## సిమెంట్ రోడ్డు వేశారు.. డ్రైనేజీ నిర్మాణం ఆపారు...



**గన్నవరం, జనవరి 22, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం గొల్లనపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డు వేశారు. ఒకచోట డ్రైనేజీ నిర్మాణం ఆపారు. దీంతో గ్రామస్తులు విస్మయానికి గురవుతున్నారు. రాజకీయ నాయకుల జోక్యంతో ఇక్కడ డ్రైనేజీ నిర్మాణం ఆగిపోయిందని అంటున్నారు. సిమెంట్ రోడ్డు నిర్మాణానికి లక్షల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెడుతుంది. అయితే గ్రామంలో రెండువైపులా డ్రైనేజీ పనులు చేపట్టారు. అయితే గ్రామంలోని రావి చెట్టు సెంటర్లో మలుపు వద్ద డ్రైనేజీ నిర్మాణం ఆపేశారు. ఓ వ్యక్తి అడ్డుపడడంతో దీనిని కట్టకుండా ఆపేసారని గ్రామస్తులు చెబుతున్నారు. రోడ్డును ఆక్రమించి ఇంటి మెట్లు కట్టడమే కాకుండా డ్రైనేజీ కట్టకుండా అడ్డుపడుతున్నాడని అంటున్నారు. కాంట్రాక్టర్ సిమెంట్ రోడ్డు వేసి పనులు ముగించేస్తున్నారు. డ్రైనేజీ కట్టకుంటే మురుగునీరు పోయే పరిస్థితి ఉండదు. ఇప్పటికైనా పనులు చేపట్టేలా చూడాలని కోరుతున్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి

### మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యం.వి.యన్ రాజు



**జగ్గయ్యపేట,జనవరి 22, మేజర్ న్యూస్ :** 36వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా పట్టణంలో హెల్మెంట్ ధరించి ద్విచక్ర వాహనాలతో మోటర్ వెహికల్ కార్యాలయం నుండి పట్టణ ప్రధాన కూడళ్లలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యం.వి.యన్ రాజు,ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యం.వి.యన్ రాజు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవియన్ రాజు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలను నడిపే వాహన చోదకులు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించాలని అని అన్నారు. వాహనాలను నడిపేటప్పుడు మద్యం సేవించి వాహనాన్ని నడుపరాదని ఆయన అన్నారు.ద్విచక్ర వాహనాల పై త్రిబుల్ రైడింగ్ చేయరాదని ఆయన అన్నారు.సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దన్నారు.ఓవర్ స్పీడ్ తో డ్రైవ్ చేయరాదని,ట్రాఫిక్ రూల్స్ ను తూచా పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్, ట్రాఫిక్, ఫైర్ శాఖల కార్యాలయ సిబ్బందితో పాటు కెసిపి సిమెంట్, మారుతి, బజాజ్, టివియస్, హీరో, హోండా, హుండై, యమహా షోరూంల సిబ్బంది పలువురు ప్రజలు తదితరులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# సాగునీటి వ్యవస్థ ప్రక్షాళన





## చివరి ఎకరాకు కూడా నీరు అందేలా సాగునీటి సంఘాలు పనిచేయాలి

### నీటి సంఘాల ప్రతినిధులు, అధికారుల సమీక్షలో ఎమ్మెల్యేలు రాము, కృష్ణ ప్రసాద్

**గుడివాడ, మేజర్ న్యూస్:** సాగునీటి వ్యవస్థ ప్రక్షాళనకు కూటమి ప్రభుత్వం కట్టుపడి ఉందని గుడివాడ, పెడన ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. గుడ్లవల్లేరు ఇరిగేషన్ బంగ్లాలో కౌతవరం డివిజన్, ఆ సెక్షన్ల పరిధిలోని డీసీ చైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు, అధికారులతో బుధవారం మధ్యాహ్నం నిర్వహించిన సమీక్షా సమావేశంలో గుడివాడ, పెడన ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మేలు చేకూర్చేందుకే సాగునీటి సంఘాలను ప్రవేశపెట్టామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న డీసీ చైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు ఇరిగేషన్ కాలువలపై జంగిల్ క్లియరెన్స్, డీసిల్ట్, ఇతర సమస్యలను ఎమ్మెల్యేలు, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వం మాదిరి కాకుండా రైతాంగ ప్రయోజనాలే తమకు ముఖ్యమంటూ ఎమ్మెల్యేలు రాము, కృష్ణ ప్రసాద్ అధికారులకు స్పష్టం చేశారు. రాబోవు రోజుల్లో ఇరిగేషన్ పనులు 100 శాతం ఖచ్చితత్వంతో జరిగేలా దృష్టి పెట్టాలన్నారు. వరదల్లో గ్రామాల్లో పర్యటించినప్పుడు రైతాంగ కష్టాలు చూసి హృదయం తరుక్కుపోయిందని నాటి రోజులను ఎమ్మెల్యే రాము గుర్తు చేసుకున్నారు. ఇరిగేషన్ వర్కులు నామమాత్రంగా చేసి వైకాపా ప్రభుత్వం దోపిడీకే ప్రాధాన్యత ఇవ్వడంతో, రైతాంగానికి ఏర్పడిన హృదయ విధారకర దృశ్యాలు మళ్లీ పునరావృత్తం కాకూడదనీ సమర్థులైన వ్యక్తులను నీటి సంఘాల అధ్యక్షులుగా గెలిపించినట్లు చెప్పారు. డబ్బులు సంపాదించుకునే వ్యవస్థలుగా మార్చిన సాగునీటి కాలువలను రైతులకు అండగా నిలిచే వ్యవస్థగా కూటమి ప్రభుత్వం మారుస్తుందని ఎమ్మెల్యే రాము చెప్పారు. పెడన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్, పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజా, తాను కలిసి రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. సాగునీటి వ్యవస్థలో సమస్యలు తలెత్తితే తమ ముగ్గురులో ఎవరి దృష్టికి తీసుకొచ్చినా సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. సాగునీటి సంఘాలన్నీ సమన్వయంతో పనిచేస్తూ చివరి ఎకరాకు కూడా నీరు అందేలా కృషి చేయాలని పెడన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ చెప్పారు. గత ఐదేళ్లలో దోపిడీకే వైకాపా ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడంతో కాలువల నిర్వహణ అస్తవ్యాస్తంగా మారిందన్నారు. రైతాంగ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సమన్వయంతో పనిచెయ్యాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మిల్క్ డైరెక్టర్ అజ్జా నగేష్, ఇరిగేషన్ ఈఈ బాబు, డ్రైనేజీ, ఇరిగేషన్ డీఈఈలు కిరణ్ బాబు, కుమార్, కౌతవరం, శ్రీను, ఏఈలు నిర్మల, రామ్ తులసి, నాగేశ్వరరావు గుడివాడ, పెడన నియోజక వర్గాల పరిధిలోని డిసి చైర్మన్లు మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు, నల్లమోతు చంద్రమోహన్రావు, బొర్ర కాశి, వెంకటలక్ష్మి నరసింహస్వామి, నీటి సంఘాల అధ్యక్షులు, పెడన, గుడివాడ నియోజకవర్గాల కూటమి నాయకులు దేశపతి, శ్రీ రామమూర్తి, పరసా వెంకటేశ్వరరావు, పోతురాజు, భద్రాచలం, వాక శ్రీనివాసరావు, జి.శ్రీరామ మూర్తి, శ్రీదర్, చంటి, బొప్పన సుభాష్ చంద్రబోస్, కృష్ణబాబు, వీరమాచినేని శివప్రసాద్, జయరాం, చిట్టి బొమ్మి నరసింహారావు, పామర్తి పోతురాజు, కానూరి సత్యబాబు, సురపనేని ప్రసాద్, బుర్ర నాగేశ్వరరావు, బుర్ర మల్లికార్జునరావు, పామర్తి కన్య భాస్కరరావు, బొర్రా మల్లేశ్వరరావు, బొప్పన బోస్, చలపాటి ప్రసాద్, పంచకర్ల సురేష్, పేర్ని జగన్, నల్లమోతు రఘురాం, సాయన శ్రీనివాసరావు, సూరిశెట్టి రాజబాబు, అరసమిల్లి శివ రాజేష్, అట్లూరి స్వరూప్, గోవాడ శివ, పలువురు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అన్ని గ్రూపులలో టౌన్ ఫస్ట్ జే ఆర్ సి- విశ్వభారతి విద్యార్థులదే..







**జగ్గయ్యపేట: జనవరి 22 మేజర్ న్యూస్ :** కృష్ణా యూనివర్సిటీ 5 వ సెమిస్టర్ ఫలితాలలో జే ఆర్ సి- విశ్వభారతి డిగ్రీ కాలేజీ విద్యార్థులు అన్ని గ్రూప్ లలో టౌన్ ఫస్ట్ తో విజయభేరి మోగించింది అని కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక జే ఆర్ సి- విశ్వభారతి డిగ్రీ కాలేజీ తృతీయ సంవత్సరం విద్యార్థుల 5వ సెమిస్టర్ ఫలితాలలో యూనివర్సిటీ టాపర్స్ గాను, అన్ని గ్రూప్ లలో టౌన్ ఫస్ట్ గా నిలిచారు అని సిహెచ్. వెంకట హర్షిని బిఎస్సి కంప్యూటర్ సైన్స్ లో 739/800 మార్కులు పి. గుణశేఖర్ బిఎస్సి లైఫ్ సైన్స్ లో 810/900 మార్కులు ఎండి అయేషా బీకాం కంప్యూటర్స్ లో 498/600 మార్కులు సాధించారు అని తెలిపారు. యూనివర్సిటీ టాపర్స్ గా గణితంలో చింతల. మానస 100/100: చుండూరు. వెంకట హర్షిని 100/100 ఫిజిక్స్ లో చుండూరు. వెంకట హర్షిని 100/100 మార్కులతో నిలిచారు అని అన్నారు. ఈ ప్రాంతంలో డిగ్రీ విద్యలో మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు అదునాతన నైపుణ్యం కలిగిన, ఉపాధి మార్గాలతో కూడిన శిక్షణను అందిస్తున్నట్లు కళాశాల యాజమాన్య ప్రతినిధులు తెలిపారు.

ఈ సందర్భముగా యూనివర్సిటీ స్థాయిలో, పట్టణ స్థాయిలో ప్రధమ స్థానం పొందిన విద్యార్థులను యాజమాన్య ప్రతినిధులు రంగాపురం. నరసింహారావు పెనుగొండ. వెంకట రాజీవ్ అభినందనలు తెలిపారు. అద్భుత విజయం సాధించిన విద్యార్థులకు, అధ్యాపకులకు కళాశాల ప్రిన్సిపాల్, వైస్ -ప్రిన్సిపాల్ కె.ఎన్ రమేష్, జె. తిరుపతి రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి రాబోయే డిజిటల్ ప్రపంచంలో విద్యార్థులకు విరివిగా ఉపాధి మార్గాలను సూచించే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ)వంటి నూతన కోర్సులను, నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో, అదునాతన కంప్యూటర్ ల్యాబ్ ని ప్రత్యేకంగా ఏఐ కోసం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భముగా కళాశాల ప్రతినిధులు జూటూరి. వెంకటేశ్వర్లు (అబ్బులు ), వి వి ఎల్ నారాయణ రావు విద్యార్థులను అభినందించారు. భారత గంతంత్ర దినోత్సవం రోజున విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు బహుమతి సత్కార కార్యక్రమం యాజమాన్యం వారి చేతుల మీదుగా నిర్వహించబడునని తెలిపారు.



## ఏఎన్నార్‌కు ఘన నివాళి

### వీఆర్ పురములో అన్నదానం నిర్వహించిన అభిమానులు

**నందివాడ, మేజర్ న్యూస్:** చలనచిత్ర నటులు, దివంగత అక్కినేని నాగేశ్వర రావు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన స్వగ్రామం వెంకట రాఘవాపురంలో బుధవారం ఆయన అభిమానులు, గ్రామస్తులు ఏఎన్నార్ చిత్రపటానికి నివాళులర్పించి అన్నదానము నిర్వహించారు. అక్కినేని కళాకేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమలాపురమునకు చెందిన ఏఎన్నార్ అభిమాని జి. రామకృష్ణ, మెరుగుమల లక్ష్మణరావు, తదితరులు ఏఎన్నార్ సినీ జీవిత విశేషాలు, జన్మభూమి స్పూర్తితో గ్రామానికి సేవలను గుర్తుచేసుకున్నారు.

## ఆకస్మికంగా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఆర్డీఓ



**జగ్గయ్యపేట,జనవరి 22, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఆకస్మికంగా ప్రభుత్వ ఆసుపత్రిని ఆర్డీవో బాలకృష్ణ తనిఖీ చేయడం జరిగింది. హాస్పటల్లో ఉన్న అన్ని వైద్య విభాగాలను పరిశీలించి, ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.మరిన్ని ఉత్తమమైన సేవలు అందించాలని డాక్టర్లకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, హాస్పటల్ నందు పారిశుద్ధ్య కార్మికులకు గత నాలుగు నెలల నుండి జీతం రాకపోవడంతో ఉన్నత అధికారులతో మాట్లాడి వారికి త్వరితగతిన జీతాలు వచ్చే విధంగా చూడాలని సూపర్నిడెంట్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మనోహర్,డ్యూటీ డాక్టర్స్ హరీష్,లోకేష్,ఆర్ఐ సూర్యకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి విజయానికి కృషి చేయండి : ఎమ్మెల్యే కుమార్ రాజా




**పామర్రు జనవరి 22 మేజర్ న్యూస్ :** రానున్న పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కూటమి తరపున పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను పామర్రు నియోజకవర్గ నుండి అత్యధిక మెజార్టీ వచ్చేలా గెలిపించాలని స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా విజ్ఞప్తి చేశారు. పామర్రు పాలశీతలీకరణ కేంద్రం మండపంలో బుధవారం సాయంత్రం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కుమార్ రాజా మాట్లాడుతూ ప్రతి నాయకుడు, కార్యకర్త తమ తమ గ్రామాలలో పట్టభద్రులను కలిసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. రానున్న కాలంలో గ్రామాల అభివృద్ధి కార్యకర్తలు పడే కష్టం పైనే ఆధారపడి ఉంటుందని, ఎక్కువ కష్టపడిన నాయకులు, కార్యకర్తల గ్రామాలకు అధిక నిధులు కేటాయిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త గత ఎన్నికల్లో వలే నిజాయితీ నిబద్ధతతో కష్టపడి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కష్టపడాలని కోరారు. నాయకులు కూడా కార్యకర్తలకు తోడ్పాటు అందించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న శాసనమండలి సభ్యుడు పర్చూరు అశోక్ బాబు



మాట్లాడుతూ శాసనమండలి, శాసనసభల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని విశదీకరించారు. అలాగే శాసనమండలి అభ్యర్థికి ఓటు వేసే విధానాన్ని సవివరంగా గ్రాడ్యుయేట్లకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో పెద్దల సభగా ఉండే శాసనమండలి భాగస్వామ్యం వహిస్తుందన్నారు. శాసనమండలి ఎన్నికలలో అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని అందుకు కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అనంతరం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా సాగుతుందన్నారు కాలంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చి దిశగా ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే రోడ్ల అభివృద్ధి, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి కార్యక్రమాలను ఇప్పటికే చేపట్టినట్లు తెలిపారు. రానున్న కాలంలో రాష్ట్రాన్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి, మంత్రి మండలి కృషి చేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మొదటి నుండి తమ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉందని, అదేవిధంగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం హామీలు నెరవేచ్చే విధంగా పరిపాలన సాగిస్తోందన్నారు. తనను గెలిపించడం ద్వారా ప్రభుత్వంలో భాగస్వామిని చేస్తే రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, పామర్రు, మొవ్వ, పమిడిముక్కల మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, లింగమనేని రామలింగేశ్వరరావు, రాజులపాటి శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అర్చక,పురోహితుల విజయవాడ సదస్సు విజయవంతం చేయండి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈనెల 24వ తేదీన విజయవాడ లబ్బీపేట శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ అర్చక పురోహిత సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అర్చక, పురోహితుల సమస్యలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద సూర్య హాజరవుతున్నారని రాష్ట్రంలోని అర్చకులు, పురోహితులు ఈ సమావేశానికి హాజరై వారి సమస్యలను తెలియజేయాలని మచిలీపట్నంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ అర్చక పురోహిత సంక్షేమ సేవా సంఘం కృష్ణాజిల్లా ఆహ్వాన కమిటీ అధ్యక్షులు లోల్లా కుటుంబ శాస్త్రి, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నాయకుడు, పి. వి. ఫణి కుమార్ ల ఆధ్వర్యంలో పట్టణంలోని పలువురు అర్చకులు, పురోహితులకు కరపత్రాలు పంపిణీ చేసారు. రాష్ట్రంలో అర్చక, పురోహితులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యలను తెలుసుకుని బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వేమూరి ఆనంద సూర్య ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ చేస్తూ, త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసివారి సమస్యలు పరిష్కరించాలని కోరడం జరుగుతుందన్నారు. పురోహితులు వివిధ రకాల కార్యక్రమాలకు రాత్రిపూట వెళ్తుంటే పోలీ



సులు ఇబ్బందులు పెడుతున్నారని, అలా జరగకుండా వారికి ప్రభుత్వంచే గుర్తింపు కార్డులు ఇప్పించాలని కోరుతున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు చాలామంది అర్చక, పురోహితులకు అందడం లేదని దృష్టికి తీసుకొచ్చారని ఇలాంటి సమస్యలన్నింటినీ ఈనెల 24వ తేదీన విజయవాడలో జరిగే సమావేశంలో చర్చించి ఇంకా అర్చక పురోహితులకు ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లేందుకు రాష్ట్రవ్యాప్త సమావేశాన్ని విజయవాడలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సమావేశానికి అందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల భాస్కర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయడమే లక్ష్యం




**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 22, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేసే లక్ష్యంగా విద్యాశాఖ ముందుకెళ్తోందని రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు అన్నారు. స్థానిక మేరీస్ స్టెల్లా కళాశాల ఆడిటోరియంలో బుధవారం ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని మానవ వనరుల అధికారులు, ప్రధానోపాధ్యాయులతో నూతన విద్యా విధానంపై ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. ప్రాంతీయ సదస్సులో డైరెక్టర్ విజయ రామరాజు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేసేందుకు మానవ వనరుల విభాగంలో భాగస్వామ్యం అయిన మేధావి వర్గంతో అవగాహనతో కూడిన శిక్షణ కార్యక్రమాలను చేపట్టామని చెప్పారు. అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో 6, 7, 8 తరగతుల విద్యార్థులు ఉన్నచోట విద్యార్థుల సంఖ్యను బట్టి ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో మోడల్ ప్రైమరీ పాఠశాల తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ ప్రక్రియ సజావుగా పూర్తి చేయడానికి జిల్లా పరిపాలన యంత్రాంగం ప్రమేయం చాలా అవసరమన్నారు. అందుకు తగిన విధంగా ఆయా సమన్వయ శాఖల అధికారులతో వర్క్ షాప్



ఏర్పా టు చేశామన్నారు. నూతన ప్రతిపాదిత విద్యా విధానంలో విద్యార్థుల సంఖ్యను ఆధారంగా చేసుకొని శాటిలైట్ ఫౌండేషన్, ఫౌండేషన్, మోడల్ ప్రైమరీ, బేసిక్ ప్రైమరీ, హైస్కూల్ పాఠశాలల ఉన్నతీకరణ చేస్తామన్నారు. ఈ మేరకు జిల్లాలో క్లస్టర్లు ఏర్పాటు, ఒక్కో క్లస్టర్ పరిధిలో 15 నుంచి 25 పాఠశాలలు ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వీటిలో చేపట్టాల్సిన మార్పులు చేర్పులపై అధ్యయనం చేసి నివేదిక ఇచ్చేందుకు కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. వారి అభిప్రాయాలను సమీకరించి ఒక సమగ్ర అధ్యయన నివేదిక రూపొందిస్తామని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డుల్లో మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుకు ప్రతి పాదనలు చేసేందుకు కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, కృష్ణా, ఎన్‌టీఆర్ జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, డా. జి.లక్ష్మీశ, పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త డైరెక్టర్ జి.నాగ మణి, ఎన్టీఆర్ కృష్ణ జిల్లాల డీఈవోలు యు.వి.సుబ్బారావు, పి.వి.జె. రామా రావు, స్పెషల్ ఆఫీసర్లు, డిప్యూటీ డీఈవోలు, ఎంఈవోలు,హెచ్ఎంలు పాల్గొన్నారు.



## క్యాట్ ఫైనల్ లెవెల్‌లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** క్యాట్ ఫైనల్ లెవెల్ లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారని ప్రిన్సిపాల్ రమేష్ బాబు తెలిపారు. బుధవారం చైతన్య పాఠశాలలో గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికేట్ నగదు బహుమతి సాధించిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ఆరు నుంచి పదవ తరగతి వరకు గల విద్యార్థులకు నిర్వహించిన నాలెడ్జి అసైన్మెంట్ టెస్ట్ లో శ్రీ చైతన్య విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారన్నారు. డిసెంబర్ 8వ తేదీ మచిలీపట్నంలో కృష్ణాజిల్లా జోన్ పరిధిలోని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన టెస్ట్ ఫైనల్లో గోల్డ్ మెడల్ మెరిట్ సర్టిఫికెట్‌తో పాటు నగదు బహుమతిని ఏడుగురు విద్యార్థులు అందుకున్నారని, గోల్డ్ మెడలు, మెరిట్ సర్టిఫికెట్లు 33 మంది విద్యార్థులు అందుకున్నారని, మరో 32 మంది మెరిట్ సర్టిఫికేట్ అందుకున్నారని అన్నారు. ఇంతటి గొప్ప ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి ముందు ముందు మరెన్నో విజయాలు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో చైతన్య విద్యాసంస్థల ఈ జి ఎం మురళీకృష్ణ ఆర్ ఐ రాజేష్ బాబు కోఆర్డినేటర్ అశోక్ డీన్ సుధాకర్ సి బ్యాచ్ ఇంచార్జ్ శివాజీ ఏవో కే శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని అభినందించారు.

## జనసేనకు గాజు గ్లాసు గుర్తు రిజర్వ్

### పవన్ కళ్యాణ్ కి అభినందనలు



**అవనిగడ్డ,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో జనసేన ను చేర్చడం జనసేనకు గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసిన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణు గోపాలరావు అభినందనలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సార్వత్రికఎన్నికల్లో 100శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సాధించిందని పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో, 2 లోక్ సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకుందని ఈ క్రమంలో జనసేన రికగ్నైజ్డ్ పార్టీగా నిలిచి, గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసుకోవడంజనసేన పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎక్కడ తగ్గి ఎలా నెగ్గాలో నిరూపించారని, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా తనదైనముద్రవేస్తూగాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి బాటలువేస్తున్నారని,భవితరాల భవిష్యత్తు కోసం, రేపటి యువత కోసం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చేస్తున్నకృషి అభినందనీయమన్నారు భవిష్యత్తులో జనసేన పార్టీని మరింత ఉన్నత స్థాయిలో నిలబెట్టడంలో సందేహం లేదు. మరొక్కసారి పవన్ కళ్యాణ్ కి అవనిగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ తరఫునహృదయపూర్వకమైన అభినందనలు తెలియపరుస్తున్నామని అన్నారు.

## స్వయం ఉపాధి అవకాశాలపై ఎన్.ఐ.ఆర్.డిలో అవగాహన

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటి నుంచి ఒక ఎంటర్ ప్రెన్యూర్ వుండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారు. జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు పంచాయితీరాజ్ సంస్థల సహకారంతో వికసిత్ పంచాయిత్‌లో భాగంగా పార్లమెంట్ పరిధిలోని రూరల్ నియోజకవర్గాలు నందిగామ, మైలవరం, తిరువూరు, జగ్గయ్యపేటకి చెందిన 16 మండలాల స్వయం సహాయక సంఘాల సమైక్య అధ్యక్షురాలకు స్వయం ఉపాధి రంగంపై అవగాహన కల్పించి ఆ తర్వాత శిక్షణ ఇప్పించేందుకు ఎంపి కేశినేని శివనాథ్ నేతృత్వంలో హైదరాబాద్ లో జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్.ఐ.ఆర్.డి) లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో గురువారం జరిగే ఒక్క రోజు అవగాహన సదస్సుకి రూరల్ నియోజకవర్గాల్లోని మండలాల స్వయం సహాయక సంఘాల సమైక్య అధ్యక్షురాలతో పాటు మొత్తం 30 మంది బుధవారం ఉదయం విజయవాడ ఇబ్రహీపట్నం నుంచి బస్సులో హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. ఈకార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కందుల కల్పన, మైలవరం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రకాష్, తిరువూరు నియోజకవర్గం సీనియర్ నాయకులు గణేష్ గౌడ్, జగ్గయ్యపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు జామా ఆనందరావు పాల్గొన్నారు.

# ప్రజా బాహుళ్యంలో విశిష్ట జనాదరణ పొందిన 'నేటి దినపత్రిక సూర్య'

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరించిన మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సమకాలిన సమస్యలను, ఎప్పటికప్పుడు తాజా వార్తలను నిరంతరం అందించే **నేటి దినపత్రిక సూర్య** ప్రజా హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకుందని, బండి రామకృష్ణ తెలిపారు బుధవారం ఆర్ కే ఫ్యామిలీ రెస్టారెంట్ దగ్గర **నేటి దినపత్రిక సూర్య** క్యాలెండర్లు, డైరీలు, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 వసంతాలు పూర్తిచేసుకుని, ప్రజా బాహుళ్యంలో విశిష్ట జనాదరణ పొందిన **నేటి దినపత్రిక సూర్య** యాజమాన్యాన్ని సిబ్బందిని అభినందించారు. క్యాలెండర్లు, డైరీలు మంచి నాణ్యతతో వేయించినందుకు బండి రామకృష్ణ **నేటి దినపత్రిక సూర్య** యాజమాన్యాన్ని, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, జనసేన నాయకులు తోట రాజేష్, **నేటి దినపత్రిక సూర్య** కృష్ణా జిల్లా బ్యూరో కూరేటి సతీష్, జనసేనా నాయకులు పాల్గొన్నారు.

# 'గణిత బ్రహ్మ' పాత్రలో అలరించిన నారాయణ విద్యార్థి కోడూరు శ్రీకృష్ణ కౌశల్







**విజయవాడ, జనవరి 22, మేజర్ న్యూస్ :** జ్ఞానపీఠ పురస్కార గ్రహీత శ్రీ వాగ్దేవి కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు "బ్రహ్మశ్రీ వెంపరాల వేంకట లక్ష్మీ శ్రీనివాసమూర్తి అధ్యక్షతన ఈ నెల 19న హైదరాబాద్‌లో కూకట్ పల్లిలో భారత వికాస్ పరిషత్‌లో సంగీత, సాహిత్య, సాంస్కృతికోత్సవం కళా సంగమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పటమట నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 4 వ తరగతి చదువుతున్న విద్యార్థి కోడూరు శ్రీకృష్ణ కౌశల్ గణిత మేథావి అయిన "గణిత బ్రహ్మ లక్కోజు సంజీవరాయ శర్మ" పాత్రలో ఏకపాత్రాభినయంతో సభ్యులందరినీ అలరించి మంత్రముగ్ధులను గావించాడు. అనంతరం కళాపీఠం వారు అంతర్జాలంలో నిర్వహించిన అంతర్జాతీయ మహాభారత కథలపోటీలల్లో గెలుపొందిన వారికి ప్రత్యక్షంగా బహుమతుల ప్రధానం చేయగా విద్యార్థి శ్రీకృష్ణ కౌశల్ అర్జున విభాగంలో బహుమతిని కళాపీఠ అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, కాకతీయ యూనివర్సిటి విశ్రాంత ఆచార్యులు సర్వభట్ల రామన్న, ప్రముఖ కవి వెంకట కవి చేతులమీదుగా అందుకున్నాడు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డా.జయప్రకాష్ నారాయణ్ ఐ.ఎ.ఎస్. విచ్చేశారు. ఎంతో మంది ప్రముఖ కవులు పండితుల మధ్య పెద్దలు,పిల్లలతో ఈ కార్యక్రమం అద్భుతంగా సాగింది. ఈ సందర్భం గా పటమట నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థి కోడూరు శ్రీకృష్ణ కౌశల్‌ను బాబుని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులైన కె.వెంకట సత్య శ్రీకాంత్, లాలిత్యలను అభినందించారు.

# మోటూరు గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాము

## తరగతుల వారిగా విద్యార్థినీలతో మాట్లాడి, సదుపాయాలపై ఆరా



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ రూరల్ మండలం మోటూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతుల వారిగా విద్యార్థినీలతో మాట్లాడి, సదుపాయాలపై అయన ఆరాతీశారు. మంత్రి లోకేష్ తన ఆలోచనలతో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తున్నట్టు చెప్పారు. బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలంటూ సూచించారు. డిజిటల్ బోర్డుల ద్వారా అధ్యాపకులు అందిస్తున్న బోధనలను విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ఆసక్తిగా విన్నారు. అనంతరం గురుకులం వసతిగృహాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. అస్తవ్యస్థంగా ఉన్న పరిస్థితులను చక్కదిద్దాలంటూ ప్రిన్సిపాల్ సంజీవిని దేవినీ సున్నితంగా హెచ్చరించారు. హెల్త్ సూపర్వైజర్ తో మాట్లాడుతూ విద్యార్థినిల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగానే వసతి గృహాల్లో విద్యార్థులకు సదుపాయాలు అందేలా అధికారులు దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ తనిఖీల్లో ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, మోటూరు పంచాయతీ కార్యదర్శి పి.జనార్ధన్, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, మోటూరు శేషగిరి, కటారి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**పామర్రు జనవరి 22 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని పెదపారుపూడి మండలం దోసపాడు గ్రామానికి చెందిన మొరవనేని సత్యం అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న విషయాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన తెలుగుదేశం నాయకులు గుండపనేని శ్రీనివాసరావు సహకారంతో ప్రవాస భారతీయుడు వెంకట్‌కు విషయాన్ని తెలుపగా ఆయన స్పందించి 25వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ ఆర్థిక సహాయాన్ని గుండపనేని శ్రీనివాసరావు సత్యం కుటుంబ సభ్యులకు అందజేశారు. తెలుగుదేశం పార్టీ తరఫున తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యే కుమార్ రాజా, ఆ పార్టీ నాయకులు గుండపనేని శ్రీనివాసరావు తదితరులకు సత్యం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# శివ సేవికుడు శివప్రసాద్‌ను సత్కరించిన ఎస్.ఎస్.ఆర్.



**అమరావతి మేజర్ న్యూస్ :** ప్రఖ్యాత శివ సేవికుడు రాయపాటి శివ ప్రసాద్ సేవలు నిరంతరం కొనసాగాలని పరమేశ్వరుని, బంటుమిల్లి కనక దుర్గమ్మ తల్లి అనుగ్రహం ఆయన కుటుంబానికి ఎల్లవేళలా వుండాలని ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో శివ ప్రసాద్ ను ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శాలువా కప్పి పూలమాల వేసి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు మాట్లాడుతూ సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా వున్న శివ ప్రసాద్ పరమేశ్వరుడు, అమ్మవారి సేవలో నిరంతరం పాల్గొంటున్నారని పలుమార్లు శ్రీశైల క్షేత్రం దర్శనం, జ్యోతిర్లింగాల దర్శనం చేసుకుంటున్నారని, ఆయన జన్మ చరితార్థం అయిందని ఎస్.ఎస్.ఆర్. ఉద్ఘాటించారు.. అర్చక స్వాములు రాజేశ్వర్, సత్యనారాయణ, కొప్పుశెట్టి సూర్య నారాయణ, కరేపాటి శ్రీనివాస్, చందా మల్లేష్, బ్రహ్మదేవర ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు. సామాన్య భక్తుడిగా వున్న తనను ఇంత ఘనంగా సత్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని రాయపాటి శివ ప్రసాద్ చెప్పారు.

# సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ



**పామర్రు జనవరి 22 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఆసిలేటి సుబ్రమణ్యం కుటుంబ సభ్యులను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరామర్శించారు. కపిలేశ్వరపురంలోని సుబ్రహ్మణ్యం గృహానికి వెళ్లిన కుమార్ రాజా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999